


# పునరుత్థానుడైన యేసుని చూసిన వారు - Who saw Resurrected Jesus

**పునరుత్థానుడైన యేసయ్య నామమునకు మహిమ కలుగును గాక!**

1. **మరియ: యోహాను సువార్త 20:17** యేసు ఆమెతో (మరియ) నేను ఇంకను తండ్రియొద్దకు ఎక్కిపోలేదు గనుక నన్ను ముట్టుకొనవద్దు; అయితే నా సహోదరులయొద్దకు వెళ్లినా తండ్రియు మీ తండ్రియు నా దేవుడును మీ దేవుడునైన వాని యొద్దకు ఎక్కిపోవు చున్నానని వారితో చెప్పుమనెను.

2. **మగ్దలేనే మరియ, యాకోబు తల్లి అయిన మరియయు, సలోమేయు: మార్కు సువార్త16:1,2,3** విశ్రాంతిదినము గడచిపోగానే **మగ్దలేనే మరియయు యాకోబు తల్లియైన మరియయు సలోమేయు** వచ్చి, ఆయనకు పూయవలెనని సుగంధద్రవ్యములు కొనిరి. వారు ఆదివారమున పెందలకడ (లేచి, బయలుదేరి) సూర్యోదయమైనప్పుడు సమాధియొద్దకు వచ్చుచుండగా, సమాధి ద్వారమునుండి మనకొరకు ఆ రాయి యెవడు పొర్లించునని ఒకరితో ఒకరు చెప్పుకొనుచుండిరి.
   **మార్కు సువార్త 16:7** మీరు వెళ్లి ఆయన మీకంటె ముందుగా గలిలయలోనికి వెళ్లుచున్నాడనియు, ఆయన మీతో చెప్పినట్టు అక్కడ మీరు ఆయనను **చూతురనియు ఆయన శిష్యులతోను** పేతురుతోను చెప్పుడనెను

3. **సీమోను పేతురు: లూకా సువార్త 24:34** ప్రభువు నిజముగా **లేచి సీమోనునకు** కనబడెనని చెప్పుకొనుచుండిరి. వారిది విని

4. **తోమా: యోహాను సువార్త20:25-28** గనుక తక్కిన శిష్యులు మేము ప్రభువును చూచితిమని **అతనితో(తోమా) చెప్పగా** అతడు నేనాయన చేతులలో మేకుల గురుతును చూచి నా వ్రేలు ఆ మేకుల గురుతులో పెట్టి, నా చెయ్యి ఆయన ప్రక్కలో ఉంచితేనే గాని నమ్మనే నమ్మనని వారితో చెప్పెను.
   ఎనిమిది దినములైన తరువాత ఆయన శిష్యులు మరల లోపల ఉన్నప్పుడు **తోమా వారితో కూడ** ఉండెను. తలుపులు మూయబడియుండగా యేసు వచ్చి మధ్యను నిలిచి మీకు సమాధానము కలుగును గాక అనెను. తరువాత తోమాను చూచి నీ వ్రేలు ఇటు చాచి నా చేతులు చూడుము; నీ చెయ్యి చాచి నా ప్రక్కలో ఉంచి, అవిశ్వాసివి కాక విశ్వాసివైయుండుమనెను. అందుకు తోమా ఆయనతో నా ప్రభువా, నా దేవా అనెను.

5. **పదునొకండు శిష్యులు, వారితో కూడా ఉన్నవారు: లూకా సువార్త 24:33-36** ఆ గడియలోనే వారు లేచి, యెరూషలేమునకు తిరిగి వెళ్లగా, పదునొకొండుగురు శిష్యులును వారితో కూడ ఉన్నవారును కూడివచ్చి ప్రభువు నిజముగా లేచి సీమోనునకు కనబడెనని చెప్పుకొనుచుండిరి. వారిది విని త్రోవలో జరిగిన సంగతులును, ఆయన రొట్టె విరుచుటవలన తమ కేలాగు తెలియబడెనో అదియు తెలియజేసిరి. వారు ఈలాగు మాటలాడుచుండగా ఆయన వారి మధ్యను నిలిచి--మీకు సమాధానమువుగాకని వారితో అనెను

6. **సీమోను పేతురు, తోమా, నతనయేలు, జెబదయి కుమారులు, శిష్యులలో మరి ఇద్దరు:**

**యోహాను సువార్త 21:1,2** అటు **తరువాత యేసు తిబెరియ సముద్ర తీరమున శిష్యులకు మరల** తన్ను ప్రత్యక్ష పరచుకొనెను. ఆయన తన్ను ప్రత్యక్షపరచుకొనిన విధమేదనగా, సీమోను పేతురును, దిదుమ అనబడిన తోమాయు, గలిలయలోని కానా అనుఊరివాడగు నతనయేలును,జెబెదయి కుమారులును, ఆయన శిష్యులలో మరి ఇద్దరును కూడి యుండిరి.

7. **అయిదు వందల మంది సహోదరులకు:** **మొదటి కొరింథీయులకు15:6** అటుపిమ్మట **ఐదు వందలకు ఎక్కువైన సహోదరులకు ఒక్కసమయమందే కనబడెను.** వీరిలో అనేకులు ఇప్పటివరకు నిలిచియున్నారు, కొందరు నిద్రించిరి.

8. **ఎమ్మాయు మార్గమున వెళ్ళుతున్న ఇద్దరు శిష్యులు:** **లూకా సువార్త 24:13-31** ఇదిగో ఆ దినమందే వారిలో
ఇద్దరు యెరూషలేము నకు ఆమడదూరమున ఉన్న ఎమ్మాయు అను ఒక గ్రామ మునకు వెళ్లుచు
14 జరిగిన ఈ సంగతులన్నిటినిగూర్చి యొక రితో నొకరు సంభాషించుచుండిరి.
15 వారు సంభాషించుచు ఆలోచించుకొనుచుండగా, యేసు తానే దగ్గరకువచ్చి వారితోకూడ నడిచెను;
16 అయితే వారాయనను గుర్తు పట్టలేకుండ వారి కన్నులు మూయబడెను.
17 ఆయన మీరు నడుచుచు ఒకరితో ఒకరు చెప్పుకొనుచున్న యీ మాట లేమని అడుగగా వారు దుఃఖముఖులై
నిలిచిరి.
18 వారిలో క్లెయొపా అనువాడుయెరూషలేములో బస చేయుచుండి యీ దినములలో అక్కడ జరిగిన
సంగతులు నీవొకడవే యెరుగవా? అని ఆయనను అడిగెను.
19 ఆయన అవి ఏవని వారిని అడిగినప్పుడు వారునజరేయుడైన యేసును గూర్చిన సంగతులే ఆయన
దేవునియెదుటను ప్రజలందరియెదుటను క్రియలోను వాక్యములోను శక్తి గల ప్రవక్తయై యుండెను.
20 మన ప్రధాన యాజకులును అధికారులును ఆయనను ఏలాగు మరణశిక్షకు అప్పగించి సిలువవేయించిరో
నీకు తెలియదా?
21 ఇశ్రాయేలును విమోచింపబోవువాడు ఈయనే అని మేము నిరీక్షించి యుంటిమి; ఇదిగాక యీ సంగతులు
జరిగి నేటికి మూడు దినములాయెను.
22 అయితే మాలో కొందరు స్త్రీలు తెల్ల వారగానే సమాధియొద్దకు వెళ్లి ఆయన దేహమును కానక వచ్చి
23 కొందరు దేవదూతలు తమకు కనబడి ఆయన బ్రదికియున్నాడని చెప్పిరని మాతో చెప్పి మాకు విస్మయము
కలుగజేసిరి.
24 మాతోకూడ ఉన్నవారిలో కొందరు సమాధియొద్దకు వెళ్లి ఆ స్త్రీలు చెప్పినట్టు కనుగొనిరి గాని ఆయనను
చూడలేదని ఆయనతో చెప్పిరి.




25 అందుకాయన అవివేకులారా, ప్రవక్తలు చెప్పిన మాటలనన్నిటిని నమ్మని మందమతులారా,
26 క్రీస్తు ఈలాగు శ్రమపడి తన మహిమలో ప్రవేశించుట అగత్యము కాదా అని వారితో చెప్పి
27 మోషేయు సమస్త ప్రవక్తలును మొదలు కొని లేఖనములన్నిటిలో తన్ను గూర్చిన వచనముల భావము
వారికి తెలిపెను.
28 ఇంతలో తాము వెళ్లుచున్న గ్రామము దగ్గరకు వచ్చినప్పుడు ఆయన యింక కొంతదూరము వెళ్లునట్లు
అగపడగా
29 వారు సాయంకాలము కావచ్చినది, ప్రొద్దు గ్రుంకినది, మాతోకూడ ఉండుమని చెప్పి ఆయనను
బలవంతముచేసిరి గనుక ఆయన వారితో కూడ ఉండుటకు లోపలికి వెళ్లెను.
30 ఆయన వారితో కూడ భోజనమునకు కూర్చున్నప్పుడు ఒక రొట్టెను పట్టుకొని స్తోత్రము చేసి దాని విరిచి
వారికి పంచి పెట్టగా
31 వారి కన్నులు తెరవబడి ఆయనను గుర్తుపట్టిరి అంతట ఆయన వారికి అదృశ్యుడాయెను.